క్రీడలతో మానసికోల్లాసం

ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కే. సంతోష రావు

విశాలాంధ్ర- తిరుపతి : విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో పాల్గొ నడం ద్వారా మానసికల్లాసాన్ని పెంపొందించుకోవాలని ఏపీఎస్పీ డీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్, ఆపరేషన్ సర్కిల్, తిరుపతి ఆధ్వ ర్యంలో ఏపీ ట్రాన్స్కో, జెన్కో, ఎపిఎస్పీ డీసీఎల్, ఎపిసిపిడిసిఎల్, ఎపిఈపిడిసిఎల్ విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ హాకీ, బాస్కెట్ బాల్, షటిల్ పోటీలు-2023ను నిర్వహిస్తున్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళా శాల క్రీడా మైదానంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి పోటీలను శనివారం ఎపిఎస్పీ డీసీఎల్ సీఎండీ కె. సంతోషరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యో గులు క్రీడా స్పూర్తితో ఈ పోటీల్లో పాల్గొని నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించు కోవాల న్నారు. తద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విద్యుత్ సంస్థల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని సూచిం చారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యో గులకు క్రమశిక్షణ అలవడుతుం దని, పరిపూర్ణ ఆరోగ్యం, ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ విద్యుత్ వినియో గదారులకు మరింత మెరుగైన సేవలను అందిం చాలని కోరారు. అనంతరం డైరెక్టర్లు ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, నాన్-హెరాల్ టైం ఉమన్ డైరెక్టర్ పి.బి. శశికళలు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 300 మంది విద్యుత్ ఉద్యో గులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఉద్యో గులు స్నేహ పూరిత వాతావ రణంలో క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షిం చారు. కాగా, ఇటీవల జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన ఉద్యో గులను ఈ సంద ర్భంగా దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వై.లక్ష్మీ నరసయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, రామ చంద్రరావు, చంద్రశేఖర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎస్పీడీసీఎల్ తిరుపతి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ యం. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు వాసురెడ్డి, పురుషోత్తం, లీలారామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్లు అమర్ బాబు, రెడ్డప్ప, దామోదర్, ముని చంద్ర, యుగంధర్, శ్రీనివాస మూర్తి, శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడా కారులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలనకై వాక్ ఫర్ ఫ్రీడం ర్యాలీ

----- డిఆర్డిఏ పిడి ఏ.డి. జ్యోతి -----

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఏ21, మూమెంట్ ఇండియా వారి సౌజన్యంతో గ్రామ జ్యోతి సొసైటీ వారి సూచనలు మేరకు వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 14వ తేదీ స్వేచ్ఛ కోసం నడక అనే బృహత్తరమైన సైలెంట్ వాక్కును పరివ ర్తన సేవా సంస్థ తిరుపతి వారు ఎం ఆర్ పల్లి డి ఆర్ డి ఏ కార్యాలయ ప్రాంగణం నుండి అన్నమ య్య సర్కిల్ వరకు వాక్ ఫర్ ఫ్రీడం ర్యాలీని ముఖ్య అతిథులు డి ఆర్ డి ఎఫ్ పి డి మరియు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. యువత, స్వచ్ఛంద ప్రతినిధులు మరియు మానవ సంరక్షకులచే నిర్వహించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పల్లం అమర్నాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఏ డి జ్యోతి విచ్చేసి మాట్లాడుతూ ఈ బృహత్తరమైన కార్యక్రమంలో ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు గౌరవం కోసం నడిచే నడక ఆశ మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం, బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని ఈ నడక ద్వారా సమాజానికి మరింతగా అవగాహన వస్తుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచించినారు. అలాగే మరో అతిథి తిరుపతి జిల్లా దిశా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శరత్ చంద్ర గారు మాట్లాడుతూ బాలలు మహిళలు సమాజంలో అణగారి వర్గాల ప్రజలు అక్రమ రవాణాకు గురికాకుండా వెట్టి చాకిరికి, వృత్తుల పేరుతో, విద్య, ఇతర రవాణాల పేరుతో ఉండటాన్ని నిర్మూలించడం కొరకు ఇలాంటి చైతన్య వంతమైన క్లిష్ట సందర్భాల కోసం హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్స్ 1098 మరియు 181 నీ ప్రతి ఒక్కరూ వారి చేతి ఫోన్లు నందు లింక్ చేసుకొని ఇతరులకు సహాయ పడడానికి సహకరించాలని సర్కిల్ ఇన్స్పె క్టర్ తెలియజేసినారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత మానవ అక్రమ రవాణా నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరివర్తన సేవా సంస్థ సభ్యులుపి వెంకటేష్, కే కుమార్, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ ఆర్ఎస్ చంద్రశేఖర్, సాయి కళ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మధుసూదన మాస్ సంస్థ అధ్యక్షులు ఎన్ దొరస్వామి పార్వతి, జీవన మిత్ర సంస్థ సెక్రటరీ విజయలక్ష్మి, ఎస్.ఆర్. కే.సొసైటీ సెక్రటరీ పి. సుబ్రహ్మణ్యం, తిరుపతి కోర్టు మండల లీగల్ సర్వీస్ అథారిటీ పారా లీకలపాలంటీర్లుగిరిజ,మార్కండేయ రెడ్డి, విజయలక్ష్మి ట్రైనింగ్ సెం టర్ యువతీ యువకులు, కళాశాల విద్యార్థుల విద్యార్థులు, తిరుపతి కాలనీ అభివృద్ధి సంఘం నాయ కులు,తిరుపతిట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి విజయ లక్ష్మీ , వారి సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్ప - ఫోటో ప్రదర్శన

ప్రత్యేక ఆకర్షణగా పౌరాణిక సన్నివేశాలు - అపురూప చిత్రాలతో ఫోటో ఎగ్జిబిషన్

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులను విశేషంగా ఆకట్టుకు నేలా టీటీడీ పుష్ప-ఫోటో ప్రదర్శనను ఆకర్షణీయంగా ఏర్పాటు చేసింది.ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా, టీటీడీ గార్డెన్ విభాగం హిందూ పురాణాలలోని అపురూప ఘట్టాలతో పాటు ద్రౌపదీ వస్త్రాప హరణం, వసుదేవుడు చిన్ని కృష్ణుని కావేరి నది దాటిస్తున్న సన్నివేశం, గజేంద్రమోక్షం, బకాసురుడు, ఘటోత్కజుడు(మాయాబజార్), మహాభారతంలో అర్జునుడు బృహన్న వలె వేషధారణ పొంది ఉత్తర కుమారుడితో ఉన్న సన్నివేశాలు ప్రత్యేకంగా నిలిచాయి. గత దశాబ్ది కాలంగా విజయవాడకు చెందిన ప్రముఖ కళాకారులు కృష్ణ కూరగాయలు, ఐస్, నవ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు మొదలైన వాటితో దేవతామూర్తుల ఆకృతులను చేస్తున్నాడు. ఈ ఏడాది కూడా బెల్ పెప్పర్స్, వంకాయలు, ముల్లంగి, చెర్రీ టొమాటోలతో అలంకరించబడిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని రూపొందించారు. నవ ధాన్యాలలో శ్రీరాముడు, ఆంజనేయ స్వామి వారిని చిత్రించారు. కాగా, రావణుడు జటాయువును వధించడం, లవ-కుశ, శ్రీరామ జననం, మోహిని-భస్మాసుర, భీమసేన-బకాసుర, తిరువ నంత పురం అనంత పద్మనాభ స్వామితో పాటు అనంతాళ్వార్ సన్నివేశాలు భక్తులను విశేషంగా ఆకర్షించ నున్నాయి.టీటీడీ ఫోటో ఎగ్జిబిషన్ లో ఈ ఏడాది అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాలు, వాహన సేవల సమయంలో యాత్రికుల భావోద్వేగాలు, టీటీడీ ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను ప్రదర్శనలో ఉంచింది. అదేవిధంగా శేషాచల అడవులలో నెలకొని ఉన్న తిరుమల ఆలయ అద్భుత దృశ్యాలను అటవీ శాఖ ఏర్పాటు చేసింది. టీటీడీ సాంప్రదాయ శిల్పకళాశాల వారిచే రాయి, సిమెంట్, స్టీల్, కలప మరియు పెయింటింగ్ లతో రూపొందించిన శిల్పాలు, ఆయుర్వేద ఉత్పత్తులు, ఆధ్యాత్మిక పుస్తకాలు ఇందులో ఉన్నాయి. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పుష్ప - ఫోటో ప్రదర్శన మరింత ఆధ్యాత్మిక శోభను ఇవ్వనున్నాయి.



శాసనమండలి విప్‌ను కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం గూడూ రు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గూడూరు సనత్‌నగర్‌లోని మేరిగ మురళీధర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి శుభాకాంక్షలు తెలి పారు. ఈ ప్రాంత వ్యక్తి వక్తి విప్‌గా ఎంపికవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు

వేడుకగా అంకురార్పణ

- నేడు పెద్ద శేష వాహనం





విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం వేడు కగా అంకురార్పణ చేపట్టారు. అంకురార్పణ సందర్భంగా సేనాధి పతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహిం చారు.వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్య ముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం.మరో ఆసక్తిక రమైన విషయం ఏమిటంటే సూర్యుడు అస్తమించిన తరువాతే అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారక' అంటారు. ఈ కారణంగా పగటివేళ అంకురాలను ఆరోపింపచేయడం తగదు. సాయంత్రం వేళ మంచి ముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో పలు పవిత్ర విత్తనాలు నాటడం తెలిసిందే. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించబడతాయి.విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సముర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు.అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు. ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈ పాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది.ఈ కార్యక్రమంలో చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్రమ కేసుల అధికారులనూ బోనెక్కిస్తాం

---- ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు ----

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్న వైకాపా ప్రభుత్వంలో పాలక ఫ్యాన్ పార్టీని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు చేసే విధానాన్ని మొన్నటి వరకు చూసామని.... పిచ్చి పరాకాష్టకు చేరడంతో సాక్షాత్తు బాధితులకు దేవాలయం లాంటి ప్రెస్ క్లబ్ సాక్షిగా జనసేన మహిళలను అరెస్టు చేసి కేసులను పెట్టి ఈస్ట్ పిఎస్ కు తీసుకెళ్లడం సిగ్గుచేటని....ఇలాంటి తప్పు డు కేసులు పెట్టే అధికారులను కూడా రానున్న రోజుల్లో బోనెక్కిస్తాం అని జనసేన పార్టీ జిల్లా అధిష్టానం, టిడిపి, సీపీఐ ముఖ్య నేతలు తీవ్రంగా హెచ్చరికలు చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్లో శనివారం మీడియా ముందు జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇన్ చార్జి కిరణ్ రాయల్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు మాట్లాడుతూ ఖాకీలు వైకాపాకు సలాం చేస్తూ ఐపిసి సెక్షన్లకు బదులు వైసీపీ సెక్షన్లను పోలీసు అధిష్టానం ఫాలో అవుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో పెట్టీ కేసులకు మించి 307 కేసులను పాలక పార్టీ అన్యాయాలను వ్యతిరేకిస్తే నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా శాశ్వతం కాదని త్వరలో జనసేన,టిడిపిప్రభు త్వం రానున్నదని...ఇదిఅధికారులంతా గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో కక్షపూరి తమైన కడప సంస్కృతిని తీసుకువచ్చారని పోలీస్ అధికారులకు సోమవారం లీగల్ నోటీసులు పంపను న్నామని, తమపై తప్పుడు కేసులు పెట్టిన వారిని కోర్టు బోనుల్లో నిలబె డతామని పేర్కొ న్నారు. న్యాయ పరంగా వారికి శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. ఇటీవల ప్రతిపక్షాలపై పెట్టిన ఎన్నో 307 కేసులు .న్యాయస్థానంలో కొట్టివేయబడ్డాయని గుర్తు చేశారు. ఎందుకు పోలీస్ యంత్రాం గం అత్యు త్సాహం చేస్తున్నదో అర్థం కావడం లేదని.... వైసీపీ ప్రభుత్వం శాశ్వతం కాదని గుర్తుంచుకో వాలన్నారు. ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ ,జనసేన పార్టీ నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్, రాజారెడ్డి,రాజేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, జనసేన, టీడిపి నేతలు తదితరులు పాల్గొని పాలక పార్టీ దురాగాతాలను ఎండగట్టారు.

బౌద్ధం శరణం గచ్ఛామి

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట పట్టణం నందు శనివారం అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తూపిలి నాగరాజు ఆధ్వ ర్యంలో బౌద్ధ దమ్మ దీక్షోత్సవం ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలను ఉద్దే శించి నాగరాజు ప్రసంగిస్తూ బౌద్ధం శరణం గచ్ఛామి అని అన్నారు.నాయుడుపేట పాత బస్టాండ్ ఆవర ణంలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు నాగరాజు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి సభ్యులతో కలిసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1935 మే 13న మహారాష్ట్రలోని యోలా వద్ద జరిగిన మహా సభలో బాబాసాహెబ్ అంబేద్కర్ "నేను హిందువుగా జన్మించాను అది నా చేతుల్లో లేనిది కానీ హిందువుగా మరణించను"అని ప్రకటన చేశారని గుర్తు చేశారు. 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ పూర్‌లో ఆరు లక్షల మంది తన అనుమా యులతో సామూహిక బౌద్ధ ధర్మాన్ని అంబేద్కర్ సేక రించారని తెలిపారు.అప్పటినుంచి ప్రతి అక్టోబర్ 14న అంబే ద్కర్ బుద్ధిష్ట డే గా బహుజనులు జరుపు కుంటు న్నారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలు మానసిక విమోచన కోసం, సాంస్కృతిక సమైక్యత కోసం బౌద్ధం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు శివానందం, వెంకటస్వామి, పట్టపురవి,మైలారిచిన్న,చెంగయ్య పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: నాయు డుపేట రైల్వే స్టేషన్ వద్ద శనివారం అనుమా నాస్ప దంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని సోదా చేయగా వారి వద్ద సుమారు మూడు లక్షల రూపాయల విలువగల 20.5 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏ. రాజేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ ఈ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం ఇచ్ఛా పురం గ్రామానికి చెందిన రంగాల కలియ రెడ్డి(30) ఒక ముఠాను ఏర్పాటు చేసుకొని తరచూ గంజాయి హెూల్ సేల్ వ్యాపారం చేస్తున్న ట్లు తెలిపారు. ఈ క్రమంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన విజయ్ కుమార్ మధు(39), శ్రీనివాస చిన్నస్వామి(40) ఇద్దరు వ్యక్తులు కలియ రెడ్డి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి తిరుపత్తూర్ తాలూకు బొమ్మకుప్పం గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తుం టారని తెలియజేశారు. గతంలో విజయ్ కుమార్ మధు అనే వ్యక్తి పై తిరుపతిలో ఐదు కేసులు నమోదై నట్లు తెలి పారు. అదేవిధంగా తనిఖీలలో భాగంగా గూడూరు పట్ట ణంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఈశ్వర్ మట్కామి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 60 వేల రూపాయలు విలువచేసే 3 కేజీల గంజాయిని స్వాధీ నం చేసుకు న్నామని తెలిపారు. అక్రమంగా గంజా యిని తరలి స్తున్న నిందితులను ఎంతో చాకచక్యంగా గుర్తించి వారి ఆటలు కట్టిస్తున్న నాయుడుపేట ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ వారి సిబ్బంది జి. రాజయ్య, రమణయ్య,వి.వెంకటేశ్వర్లు అభినందించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామికి రత్నంగి అలంకారం

విశాలాంధ్ర -సుళ్లూరుపేట : సూళ్లూరుపే టలో వెలసి ఉన్న శ్రీ మద్వెంకట రామమూర్తి ఆలయం లో జరుగుతున్న పెరటాశి మాసం ఉత్సవాల లో భాగ ంగా నాల్గవ శనివారం ను పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక రత్నంగి అలంకారం చేశారు, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి పూజలు చేశారు, అన్నప్రసా దాలు పంచిపెట్టారు, ఆలయ ప్రధాన అర్చ కులు వినుకొండ అనంతకుమార్ దీక్షు తులు అద్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర్లు, మదరపాకం సురేష్, భగవాన్ దాస్ ,బిరక శ్యామ్ సహకారాన్ని అందజేశారు.

తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

---- హాజరైన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి దంపతులు ----

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం 6.20 గంటలకు వైభవంగా అంకు రార్పణ చేశారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకట్ల కైంకర్యాలు నిర్వ హించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అనంతరం స్వామివారి ఉత్సవర్లను అలంకార మండపానికి తీసుకొచ్చి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు పుణ్యాహ వచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, యాగ శాలలో అంకురా ర్పణ, శుద్ధి క్రతువులు ఆగమోక్తంగా నిర్వహించారు. యాగశాలలో నిర్వహించిన అంకురార్పణ క్రతు వులో నవధాన్యాలను నవపాలికల్లో నింపి సకల దేవతలను స్వామి వారి ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం స్వామి వారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ చేసేందుకై విశ్వక్సేనుల వారిని మాడ వీధుల్లో ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థపాక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, ఆలయ ఈవో సుబ్రమణ్యం రెడ్డి, కంకణ భట్టర్ గిరిధర్ బట్టాచార్యులు, వేద పాఠశాల ప్రన్సిపల్ బ్రహ్మాజి శర్మ, పలువురు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విష్ణు సేనాపతే.. విష్వక్సేనుడు..: శైవ సంప్రదాయంలో గణపతిని తలుచుకున్నట్లుగానే వైష్ణవులు తొలిగా విష్వక్సేనుల వారిని స్మరిస్తారు, పూజిస్తారు. ఈయన విష్ణుగణాలకు అధిపతి, వైకుంఠ సేనాని సాక్షాత్తు విష్ణువులాగే చతుర్భుజాలతో ఉంటాడు. కుడిచేతిలో అభయ ముద్రనిస్తూ ఎడమచేతిని కటి వద్ద ఉంచుకుని, పర హస్తములలో శంఖు చక్రాలను ధరించి దర్శనమిస్తాడు. వైష్ణవులు స్మరించే గురు పరంపరలో ఈయన స్థానం మూడవది. మొదట విష్ణువు, రెండు లక్ష్మీదేవి, విష్వక్సేనుల వారు భాద్రపద మాసంలో పూర్వాషాఢ నక్షత్రంలో ఆవిర్భవించారు. బంగారుశరీర వర్ణంతో విశాలమైన కనులతో పుట్టుకతోనే దేహంపై శంఖం, ఖడ్గం, ధనస్సు చిహ్నాలతో సేనాపతి అవుతాడనే సంకేతంగా పుడతాడు. ఈయనను కశ్యపమహర్షి పెంచి వేదాన్ని, మంత్ర శాస్త్రాలను నేర్పిస్తాడు. తరువాత వృషభాద్రిపై 12 సంవత్సరాల పాటు తపస్సు చేసి శ్రీనివాసుని అనుగ్రహం తో సేనాధిపతిగా సేవలు అందిస్తాడు. అప్పటి నుంచి ఏడాదికి ఒక్క సారి జరిగే బ్రహ్మోత్సవాలలో ముందుగా సేనాధిపతి ఉత్సవం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆయన మాడ వీధులలో ఊరేగింపుగా వచ్చిన తరువాత శ్రీవెంకటేశ్వర స్వామి వారు వివధ రకాల వాహనాలపై వేంచేస్తారు.

సింహ గర్జన గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : నూర్ భాషాల ఆశయ సాధనాల కోసం అక్టోబర్ 29 వ తేది ఆదివారం సాయంత్రం గుం టూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజీ రాష్ట్ర నూరుబాషా సంఘం ఆధ్వర్యంలో సింహ గర్జన సభను పురస్కరించుకుని శనివారం గూడూరులో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సలీమ్ భాయ్ మాట్లాడుతూ సింహ గర్జన సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నూర్ బాషా ప్రతినిధులు, నూరుబాషా సోదరులు, మహిళలు హాజరవుతున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, నగర, జిల్లా, మహిళా, యూత్ కమిటీ, రాష్ట్ర నాయకులం దరూ హాజరై ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. చట్ట సభలలో నూర్ బాషాల కు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం నూర్ బాషాలకు పదవులు కేటాయించాలన్నారు. చట్ట సభలలో ఏ పార్టీ ఐతే నూరు బాషాలకు అవకాశం ఇస్తుందే ఆ పార్టీకిహే సంపూర్ణ మద్దతు తెలువుతా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ దిల్ షార్, గూడూరు మండల అధ్యక్షులు షేక్, చాంద్ బాషా, గూడూరు యూత్ అధ్యక్షులు షేక్ బాబా బాయ్, గూడూరు యూత్ ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీమ్, షేక్. జిలాని, షేక్ ఖాదర్ బాబా, షేక్. ఖయ్యుమ్, టైలర్ షేక్ చాంద్ బాషా, షేక్. సుబాన్, షేక్ దూది నజీర్, షేక్, ఖాదర్ బాషా, షేక్ సలీమ్, షేక్ జైనుద్దీన్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు తప్పవు

ట్రాఫిక్ నియంత్రణకు సర్వం సిద్ధం

ఉత్సవ నిర్వణకు 300మంది పోలీసులతో బందో బస్తు : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలో జరిగే శ్రీ ఆంజనేయ స్వామి జెండా ఉత్సవాల ను శాంతియుతంగా ప్రజలు జరుపుకోవాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జెండా ఉత్సవాల్లో ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే అటువంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జెండా నిర్వహణకు గూడూరు పట్టణంలో 300 మంది పోలీసు సిబ్బంది తో పటిష్ట బందో బస్తును ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పట్ట ణంలో కరణాల వీధి, తూర్పు వీధి, గమళ్ళ పాలెంలో ఒక సీఐ, ఒక ఎస్ఐ, 10 మంది పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. పాదచారులకు, ద్విచక్ర వాహన దారులకు ఎలాంటి ఇబ్బందీ లేకుం డా నియంత్రణా చర్యల్లో భాగంగా సాధుపేట సెంటర్, సంగం థియేటర్, రైల్వే స్టేషన్ మీదుగా దారి మళ్లించామన్నారు.ప్రజలు పోలీస్ వారి నిబంధనలు పాటించి జెండా ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ దశరదరామారావు, ఒకటో పట్టణ సీఐ హజరత్ బాబులు ఉన్నారు.

చంద్రబాబుకు మెరుగైన చికిత్స అందించాలి



విశాలాంధ్ర వెంకటగిరి : మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంఛార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు అక్రమ అరెస్టు చేసి రిమాండ్ పై రాజమండ్రి జైల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఆరోగ్యం క్షీణిస్తునందున వెంకటగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పత్రిక విలేకర్లు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అలర్జీ డిహైడ్రేషన్ సమస్యలతో బాధపడుతున్నారని వారికి ఎయిమ్స్ లాంటి జాతీయ వైద్య సంస్థల్లో మెరుగైన చికిత్స అందించాల్సిన అవసరం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉందని కావాలనే ఈ ప్రభుత్వం చంద్రబాబుని మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పెడుతున్నారని ఇవి ఇలా కొనసాగితే తెలుగుదేశం నాయకులకే కాదు ప్రజలు వ్యతిరేకత తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు వెంకటగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులులిఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర యువత కార్యదర్శి కె.వి.కె. ప్రసాద్, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు తాండవ చంద్ర రెడ్డి, నియోజవర్గ అధ్యక్షులు మంకు ఆనంద్, పార్లమెంటు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాపూరి సుధాకర్, పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టిపు వెంకట చలపతి, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు రఫీ, నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు గజ్జల చెన్నకేశవులు, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు గౌరబత్తిన చెంచయ్య, 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, పట్టణ యువత అధ్యక్షులు పేరుబోయిన సుబ్బుయాదవ్, పట్టణ కమిటీ సభ్యులు దొడ్డి భాస్కర్ రెడ్డి, జింక బాలసుబ్రహ్మణ్యం.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వెంకయ్యస్వామి పీఠం సురేష్ రెడ్డి శాంతి దంపతుల సహకారంతో భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పిడి కరిముల్లా, మ ప్రభాకర్, కుమార్ నాయుడు, ప్రభాకర్, కృష్ణా రెడ్డి, సతీష్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మీకే మా మద్దతు

- టీటీడీ చైర్మన్‌కు అన్ని ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిలో సుమారు లక్ష మంది టీటీడీ, అనుబంధ సంస్థల రెగ్యులర్, కాంట్రాక్టు, కార్పొరేషన్ ఉద్యో గులు, వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. అందుకు అనుగు ణంగా తిరుపతిలో సుమారు 50 శాతం టీటీడీ ఆస్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ బడ్జెట్ లో 1శాతం నిధులు తిరుపతి అభి వృద్ధికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి తాము అండగా ఉంటా మని టీటీడీ లోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే శక్తులను బహిరంగంగా అడ్డుకుంటామని వారు చెప్పారు. ఆమేరకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గంపల వెంకట రమణారెడ్డి, గోల్కొండ వెంకటేశం, ఆంజనేయులు, జాటోత్ భాస్కర్, ప్రసాదరావు, కట్టమంచి ఇందిర, సామిరెడ్డి కల్పన, రేణు దీక్షిత్, డాక్టర్ కుసుమ నేతృత్వంలోని ఉద్యోగుల బృందం శనివారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం పట్ల చైర్మన్ ను ఆయన నివాసంలో కలసి కృతజ్ఞతలు తెలిపెందుకు వచ్చామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట సుమారు 650 ఎకరాల భూమి సమీకరించి టీటీడీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం కరుణాక రెడ్డికే సాధ్యం అయ్యిందని వారు చెప్పారు. టీటీడీ బడ్జెట్ లో తిరుపతి అభివృద్ధికి 1 శాతం నిధులు కేటాయించడాన్ని రాజకీయ ప్రయోజ నాలకోసం ఒకరిద్దరు రాజకీయ పార్టీల నాయకులు అడ్డుకునే ప్రయ త్నం చేయడం దురదృష్టకరమన్నారు. ఈ అభివృద్ధిని టీటీడీ ఉద్యో గులు, యాత్రీకులు కూడా అనుభవిస్తారని వారు చెప్పారు. పారిశుధ్య కార్మికులకు 5 వేల దాకా, కార్పొరేషన్ ఉద్యోగులకు 3 శాతం జీతం పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని వారు అభినందించారు. భవిష్యత్తులో కూడా కరుణాకర రెడ్డి తీసుకునే నిర్ణయాలకు అండగా ఉంటామని చెప్పారు. చైర్మన్ కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల తనకున్న ప్రేమ, అభిమానం వల్లే తాను ఈ నిర్ణయాలు తీసు కున్నానని చెప్పారు. ఉద్యోగులందరికీ ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి లోని టీటీడీ ఆస్తులపై మున్సిపల్ కార్పొరేషన్ ఒక్క రూపాయి కూడా పన్ను వేయడం లేదనే విషయం కూడా అందరూ గుర్తించాలని కోరారు. అలాగే టీటీడీ సంస్థలు, నివాస ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. తిరుపతి అభివృద్ధి, భక్తుల సదుపాయాల అభివృద్ధి విషయాల్లో టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్ పరస్పర సహ కారంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

శివయ్య భక్తులకు కరెంటు కష్టాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శనివారం రాహు కాల సమయంలో ఓ గంట పాటు శివయ్య భక్తులకు కరెంటు కష్టాలు వచ్చాయి. రెండవ శనివారంతో పాటు మహాలయ అమావాస్య కావడంతో రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. రెండవ శనివారం కావడంతో విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం విద్యుత్‌శాఖవారు సరఫరా ఆపేశారు. ఈ సమయంలో ఆలయం వద్ద ఉన్న జనరేటరు పని చేయక పోవడంతో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో రాహు-కేతు మండపాల్లో ఉన్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ లేక పోవడంతో రాహు-కేతు మండపాలు చీకటి కమ్ముకున్నాయి. కొంతమంది భక్తులు మండపాల్లో పని చేసే ఆల య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు చేసేది లేక నిశ్శబ్దంగా బయటకు వెళ్లారు గంట తరువాత ఆల య అధికారులు జనరేటరు మరమ్మతు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. దీంతో భక్తులు, ఆలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. కాగా ప్రతి నెలా రెండవ శని వారం రోజున ఇలా విద్యుత్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఆలయ అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాల్సి ఉందని భక్తులు కోరుకుంటున్నారు.

ఉచిత మరుగుదొడ్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ సమీపంలోని జలవినాయక స్వామి ఆలయం పక్కన గల ఉచిత మరుగుదొడ్లకు అధికారులు మరమ్మతులు చేయించారు. విశాలాంధ్రలో శనివారం 'అయ్యా...! మరుగుదొడ్ల నిర్వహణ ఇలాగేనా..? అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు వెంటనే స్పందించారు. జల వినాయక స్వామి ఆలయం పక్కనే ఉన్న ఉచిత మరుగుదొడ్లలో నీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. తలుపులకు కూడా మరమ్మతులు చేస్తున్నారు. ఇకపై ఈ ఉచిత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేటట్లు చర్యలు తీసుకుంటామని ఆలయ అధికా రులు చెప్పారు. ఉచిత మరు గుదొడ్లకు మరమ్మ తులు చేయడంతో పాటు శుభ్రంగా ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణ మైన విశా లాంధ్ర జాతీయ దినపత్రికను పలువురు అభినందించారు.

దసరా పండుగ ముసుగులో
జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవు

సత్యవేడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: దసరా పండుగ ముసుగులో ఎవరైనా జూదా లకు పాల్పడితే చర్యలు తప్పవని సత్యవేడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడు తూ ప్రస్తుతం దసరా సెలవులు నేపథ్యంలో పిల్లలపై వారి తల్లిదండ్రులు ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం,బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా మద్యం సేవించి రేష్ డ్రైవింగ్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కేసుల నమోదు కూడా వెనుకాడేది లేదన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ముఖ్యంగా యువత దూరంగా ఉండాలన్నారు.దసరా సెలవులను పురస్కరించుకొని పలు పర్యాటక ప్రాంతాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఇటీవల కొందరు యువకులు పర్యాటక కేంద్రాలకు వెళ్లినప్పుడు అక్కడ పని చేస్తున్న సిబ్బంది కళ్ళు కప్పి మద్యం సేవించి వాటర్ ఫాల్స్‌లోకి దూకుడు వల్ల మరణ మృదంగాలు వినిపించడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు.తద్వారా కన్నవారికి కడుపు సోకం మిగిల్చినవారు అవుతారన్నారు.అందువల్ల చిన్నతనం నుంచి పిల్లలను క్రమశిక్షణతో పెంచాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఎంత ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.ఏది ఏమైన దసరా ముఖ్యమైన పండుగ కావడం వల్ల ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజుల దేవీ నవరాత్రులతో పాటు పదవ రోజు విజయదశమి కలసి వస్తున్న క్రమంలో దసరా పండుగను కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య,భక్తిశ్రద్ధలతో జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

16 నుండి ఎల్లమ్మదేవీ నవరాత్రి బ్రహ్మోత్సవాలు

---- ఆలయ కమిటి ----

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన సత్యదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయం లో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సి.ఆర్. తిమ్మారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, చంద్రగిరి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ విజయసాగర్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 16 నుండి 24వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 16వ తేది శ్రీలక్ష్మి,17న గజలక్ష్మి, 18 న అన్నపూర్ణ దేవి, 19న శ్రీనారాయణి, 20వ తేది శ్రీ సరస్వతి, 21 శ్రీ గాయత్రి,22 శ్రీ రాజరాజేశ్వరి, 23 శ్రీ దుర్గా దేవి,24 వ తేది మహిషాసుర మర్ధిని అలంకరణలతో అమ్మవారిని అలంకరిస్తారు. ఈ ఏడాది అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం పనులు జరుగుతున్న కారణంగా అమ్మవారి ఊరేగింపులు ఉండవని భక్తులు విశేషంగా అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్, కార్యనిర్వహణాధికారి తెలిపారు.

అబద్ధపు ప్రచారాలు, అవాస్తవాలు మానుకోండి

----- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి -----

విశాలాంధ్ర-తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం డబ్బులు తిరుపతికి తిరుపతి అభివృద్ధికి వాడ రాదంటూ ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి వ్యతిరేకులు కమ్యూనిస్టులు అంటూ టీటీడీ గురించి నైతికంగా మాట్లాడే హక్కు లేదంటూ కమ్యూనిస్టులపై అవాకులు చవాకులు పేలారు దీనిని సిపిఐ పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం వాస్తవాలు తెలియకుండా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతున్నారని కరోనా కష్టకాలంలోను మరియు కేంద్ర ప్రభుత్వం వద్ద టీటీడీ మెరుగైన పారిశుద్ధ్యం పరిశుభ్రమైన ప్రదేశాలు ఉన్నాయంటూ అవార్డు గెలుచుకున్న సంగతి భాను ప్రకాష్ రెడ్డికి గుర్తు లేదా ఆ అవార్డు తేవడానికి కార్మిక వర్గం కృషి ఆ కృషి వెనుక కమ్యూ నిస్టులు ఉన్నారన్న సంగతి మరిచారా టీటీడీ డబ్బులు తిరుపతి అభి వృద్ధికి ఎందుకు వాడరాదు మీకు స్పష్టత ఉందా తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు వాడటానికి అభివృద్ధి చేయడానికి మా వద్ద ప్రణాళిక ఉంది బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా పీఠాది పతుల పేరుతో స్వామీజీల పేరుతో టీటీడీ డబ్బులు కోట్లాది రూపాయలు కైంకర్యంగా అప్పజెపుతున్నారే వారు టీటీడీహుండీలో ఎంత వేశారు.. పేద మధ్య తర గతి ప్రజానీకానికి ప్రతిని ధులు కమ్యూ నిస్టులు వారి ముక్కుల రూపంలో ఎంత చెల్లిస్తున్నారో మీకు తెలుసా తిరుమల తిరుపతి దేవస్థానం ఇవి రెండింటిని విడదీయలేము టీటీడీకి తిరుపతితో ఉన్న అవినాభావ సంబంధం అలాంటిది టీటీడీ ఆస్తులు తిరుపతిలో 40% పైగా ఉన్నాయన్న సంగతి బిజెపి మరిచిపోయారా 40 శాతం ఆస్తు లున్న తిరుపతిని అభి వృద్ధి చేయవలసిన బాధ్యత టిటిడికి లేదా తిరుపతి ప్రజల దాహార్తి తీర్చ దానికి కట్టిన కళ్యా ణిడ్యామ్ నీటిని టీటీడీకి అప్పజెప్పిన సంగతి మరిచారా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉంది భాను ప్రకాష్ రెడ్డి వాస్తవాలను మరిచి అబద్ధ ప్రచారాలు మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి హితవుపలికారు.

పొక్కాలమ్మ ఆలయానికి సర్పంచ్ కె.రామచంద్రరెడ్డి భారీ కానుక

--- 9లక్షలు విలువైన అమ్మవారికి వెండి వస్తువులు బహుకరణ ---

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుచానూరు గ్రామదేవత శ్రీ పొక్కాలమ్మ ఆలయానికి తిరుచానూరు సర్పంచ్ కే. రామచం ద్రారెడ్డి దంపతులు రూ.9 లక్షల విలువైన వెండి సామాగ్రి కానుకగా శనివారం అందిం చారు. 6కేజీల వెండితో తయారు చేసిన అమ్మవారికి కిరీటం, నాగ పడగ,శూలం ఇతర పూజ సామాగ్రి కానుకగా అందించారు. అలాగే ఆలయం ప్రాంగణంలో 250 కేజీలతో తయారు చేసిన భారీ త్రిశూలాన్ని ఆలయానికి బహుక రించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రిశూలాన్ని ప్రతిష్టించారు.అలాగే శ్రీ పొక్కాల అమ్మకు కిరీటం, త్రిశూలం, నాగ పడగ అలంక రిం చారు.దాత సర్పంచ్ కె.రామ చంద్రరెడ్డిని ఆలయ చైర్మ న్‌శ్రీధర్ రెడ్డి సన్మానించి అమ్మ వారి ప్రసాదాలు అందిం చారు.ఈ కార్య క్రమంలో ఎంపీటీసీలు నరేష్‌రెడ్డి,యోగానంద రెడ్డి,పలురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మద్యం షాపు ఏర్పాటుపై నిరసన

విశాలాంధ్ర -కోట: కోట పట్టణ పరిధిలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సమీపంలో ప్రభుత్వ బ్రాందీ షాపు ఏర్పాటును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టిడిపి నాయకులు శనివారం నూతనంగా ఏర్పాటు చేయనున్న బ్రాందీ షాప్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 600మంది విద్యార్థులు చదువుకొనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులం సమీపంలో ప్రభుత్వ బ్రాందీ షాపు ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని.దీనిపై ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. ఇక్కడ మద్యంషాప్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల ఆలోచనవిధానాలు మారే అవకాశం ఉందని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మందుబాబులు ఆగడాలతో గొడవలు జరిగే అవ కాశం ఉందన్నారు అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్ల లను చూసేందుకు అదే దారిన రాకపోకలు సాగించాల న్నారు. వెంటనే మద్యం దుకాణం ఏర్పాట్లు నిర్ణయాన్ని ఆపివేయాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిం చారు. ఈకార్యక్రమంలోఎంపీటీసీలు షేక్ షంసుద్దీన్,దారా సురేష్, నారా యణ ,తెలుగుదేశం పార్టీనాయకులు మర్రి అనిల్,చెంగల రావు,పిండి వెంకటకృష్ణయ్య, మురళి ,అనూక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు కన్యకా పరమేశ్వరాలయంలో ఆదివారం నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహిస్తారని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

సింగిల్ నెంబర్ లాటరీ ఆడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరిలో ఎవరైనా సింగిల్ నెంబర్ లాటరీ ఆడినట్లు తెలిసిన వెంటనే సబ్బు అధికారులకు సమాచారం ఇవ్వాలని సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు వెంకటగిరిలో శనివారం తొలిమెట్ట ప్రాంతంలో రామాలయం వద్ద సింగిల్ నెంబర్ లాటరీ ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను 23 వేల రూపాయల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు, తొలిమెట్ లోని మనోహర్ ఇంటి వద్ద ఇదే సింగిల్ నెంబర్ లాటరీ ఆడుతున్న నలుగురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూపాయలను మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు మొత్తం 36 వేల రూపాయలు , ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పి నాగేశ్వరరావు తెలిపారు ఈ దాడుల్లో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ చంద్రగిరి పట్టణం నందు ఆంజనేయ స్వామి ఆలయంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని ఆంజనేయ స్వామి ఆలయంలో చంద్రబాబు నాయుడు పేరున అర్చన చేసి ఆంజనేయస్వామి సహస్రనామ కీర్తనలతో కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై పెట్టిన కేసులు అక్రమ కేసులు అని తెలిపారు. ఈ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష సాధింపుల్లో భాగంగా మా నాయకుడిపై అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయన త్వరగా జైలు నుంచి విడుదల అవ్వాలని మహిళలు ఆంజనేయస్వామిని ప్రార్థించారు. చంద్రగిరి మండల పరిధిలోని మహిళలందరూ చంద్రబాబు నాయుడు బయటకు రావాలని ఆంజనేయస్వామిని మొక్కుకున్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

నవోదయలో 9,11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు చివరి తేదీ 31అక్టోబర్2023

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు అక్టోబర్ 31 వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు.9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.పై తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2023 - 24 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల ,బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1 నుండి 2009 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని,పరీక్షా తేదీ 10 ఫిబ్రవరి 2024న ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

తాయిలాలకు తల ఊపే సమయం దాటి పోయింది

ఎమ్మెల్యే స్వార్థంతోనే 2021 వరదల్లో పుదిపట్లకు ప్రమాదం - 2024లో ఎన్నికలలో చంద్రగిరిలో ఎగరబోయేది పసుపు జెండానే

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కుట్ర అరాచకంతో కలగలిపి జగన్ పాలన సాగిస్తున్నారని చంద్రగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలందరికీ తెలియ చెప్ప టానికి తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలో ఇంటింటికి శని వారం మీ ఇంటికి మీ పులివర్తి నాని, "బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న పులివర్తి నానికి నాయకులు, కార్యకర్తలు పూల వర్షంతో బాణాసంచ పేలుళ్లతో అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పడుతూ తమ అభిమాన నాయకుడిపైన పూల జల్లు కురిపించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న కుళ్ళు రాజకీ యాలను, జగన్ కపటబుద్ధిని వివరిస్తూ, కరపత్రాలు అందిస్తూ నాని నాయకులతో కలిసి ముందుకు సాగారు. ఒక్క అవకాశం పేరుతో వచ్చిన నక్కజిత్తుల జగన్ మాటలకు మోసపోయి ఇప్పుడు ఇబ్బం దులు పడుతున్నామని ప్రజలు నానికి తెలిపారు. గతంలో జరిగిన పొరబాటును ఇక జరగనివ్వమని రాబోయే ఎన్నికలలో టిడిపికి ఓట్లేసి గెలిపిస్తామని ప్రజలు నానికి హామీ ఇచ్చారు. ఒక్క పొరపా టుతో ఒక తరం వెనుకబాటుకు గురి అయ్యిందంటూ పలువురు నాని ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఒత్తిడితో అధికారులు చేపట్టిన అప్రజాస్వామిక చర్యలకు వారే బలి అవతారని హెచ్చరించారు. వైసిపి అరాచకానికి తోడు అవుతున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఎవరు ఎన్ని కుట్ర లు, కుతంత్రాలు పన్నినా చంద్రగిరి కోట పైన 2024లో ఎగిరేది పసుపు జెండానేనని ఇందుకోసం అందరం అహర్నిశలు కంకణ బద్ధులై పని చేద్దామని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయ కులు, యువత, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన లాస్యశ్రీకి అభినందనలు

జ్ఞాపికను అందించిన వీవర్స్ ఫెడరేషన్ నాయకులు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : ఢిల్లీలో ఎన్‌సిసి క్యాడెట్ గన్ షూటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జట్టు సభ్యురాలు మన్నె లాస్యశ్రీని తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం లోని వారి స్వగృహం నందు వీవర్స్ ఫెడరేషన్ నాయకులు కలిసి సత్కరించి,జ్ఞాపికను,ఆశీస్సులు అందించి,అభినందనలు తెలిపారు. వీవర్స్ ఫెడరేషన్ లో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ వీవర్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాప కుమారస్వామి,మన్నెముద్దు శ్రీనివాసులు,గుత్తి త్యాగరాజు,కన్నా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని,వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని మన్నె లాస్య శ్రీ తల్లిదండ్రులు మన్నె బుషేంద్రబాబు-మన్నె భాగ్యేశ్వరి దంపతులను అభినం దించి ,బిడ్డను ప్రోత్సహించిన విధానంను ప్రశంసించారు.తమ బిడ్డ వ్యక్తిత్వ వికాసం కోసం మాత్రమే ఎన్సిసిలో చేరడానికి ప్రోత్సహించామని, తర్వాత ఆమె ప్రతిభకు అండగా నిలబడ్డామని తల్లిద ండ్రులు వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు తెలిపారు.పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులుకు, గురువులకు మంచి పేరుకు తీసుకొని రావడం హర్షించదగ్గ విషయమన్నారు.ఇందుకు సహకరించిన ఎన్సిసి అధికారులకు,పాఠశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు.సామాన్య చేనేత కుటుంబం నుండి దేశ రాజధాని ఢిల్లీ స్థాయి వరకు చేరుకుని తన ప్రతిభను కనబరచిన విద్యార్థిని మన్నే లాస్యశ్రీ లాంటి వారు ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకమని,అలాంటి వారిని గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని, రాష్ట్ర,జాతీయ,స్థాయిలో ప్రతిభ కనబరిచే వారికి తమ వంతు సహా య సహకారాలు ఎప్పుడూ ఉంటుందని వీవర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్నె హేమంత్ కుమార్, చిన్నారులు వర్షిక,డాలిప్రియ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు

------ చోద్యం చూస్తున్న విద్యాశాఖ ------

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పిల్లలు చదువుతో పోటీపడి రేయనక పగలనక కష్టపడి చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులు కాస్త ఊరటనిస్తాయి. ఈ దసరా సెలవులలోని నవ రాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగమే పెరటాశి నెల ' తిరవళ్ల శనివారం' ఉత్సవాలు జరుగుతాయి. ఇంతకాలం చదువుతున్న విద్యార్థులకు తిరునాళ్ల ఉత్సవాలతో కాస్త పిల్లలకు విద్యాభారంపై ఉపశమనం కలుగుతుంది. వీటన్నిటిని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారు నిబంధనలు తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలం ఉన్న స్థాయి అధికారులు చోద్యం చూస్తున్న వైనం. ఏపీలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా స్కూళ్లకు దసరా సెలవులు శనివారం నుంచి ప్రారంభం అయ్యాయి. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్ర అధికారుల ఆదేశాలకు విరుద్ధంగా పిల్లల ఆనందాన్ని హరిస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యం.14 తేది నుండి ఈ నెల 24వ తేదీ వరకూ ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులు ప్రకటించింది. వీటితో పాటు ప్రైవేటు స్కూళ్లకు ఈ ఆదేశాలు వర్తిస్తాయిని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.అయితే మండలంలోని ప్రైవేట్ పాఠశాల వారు పరీక్షల పేరుతో,సిలబస్ పూర్తి కాలేదంటూ పాఠశాలలను నడిపిస్తున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ హెచ్చరించింది. సిలబస్ పేరుతోనో, పరీక్షల పేరుతోనే స్కూళ్లను దసరా సెలవుల్లో నిర్వ హిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ప్రైవేటు విద్యా సంస్థలు సైతం నడు చుకోవాల్సిందేనని ఇందులో పేర్కొన్నారు. ప్రభు త్వ నియమ నిబంధనలు పాటించకుండా సిలబస్ పూర్తి కాలేదనే నెపంతో, స్టాఫ్ మీటింగ్, వర్క్ షాప్, రిజిస్టర్ వర్క్ పేరుతో మరియు అదనపు తరగతులు నిర్వహిస్తే ఆ ప్రైవేట్ విద్యా సంస్థల పైన మండల విద్యాశాఖ అధికారులు తోపాటు ఉన్నతాధికారులకు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు,బాలల హక్కుల కమిషన్ కు పిర్యాదు చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాలల హక్కులను హరిస్తున్న ప్రైవేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

స్విమ్స్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల 3వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహణ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ నందు 2023 - 24 వ విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల కొరకు బి.ఎస్.సి. (నర్సింగ్), బ్యాచ్‌లర్‌ఆఫ్ ఫిజియోథెరపీ (బి.పి.టి), బి. ఎస్.సి .(పారామెడికల్) కోర్సుల నందు ప్రవేశం కొరకు 3వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు స్విమ్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు.అక్టోబర్ 16 నుండి 18 వరకు స్విమ్స్ వెబ్సైట్ నందు పొందు పరచిన లింకు ద్వారా కోర్సుల ఎంపికను తప్పనిసరిగా చేసుకోవలసినదిగా ఇది వరకు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులను కోరడమైనది. 3వ కౌన్సిలింగ్ కోర్సుల యొక్క వివరాలు అనగా సీట్ల సంఖ్య, ఫీజు వివరములు, ఎంపిక విధానం, వెబ్ ఆప్షన్ లింక్ కొరకు, ఇతర వివరముల కొరకై స్విమ్స్ వెబ్ సైట్ : https://svimstpt.ap.nic.in ను సందర్శించవలసిందిగా కోరారు.

వీల్ చైర్ వితరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న రోటరీ భవన్ లో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిల్లకూరు మండలానికి చెందిన పోలయ్య అనే దివ్యాంగుడికి పీ. సాయి శివ కుమార్ దాతృత్వంతో వీల్ చైర్ అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సీ. రామకృష్ణ స్వరూప్, శ్రావణ్ కుమార్, కే. మునిగిరీష్, బీ. దశరథరామిరెడ్డి, కృష్ణయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్చక,పురోహిత కుటుంబాలకు ఫలసరుకులు వితరణ

విశాలాంధ్ర - కోట: కోట మండలం,సిద్ధవరం గ్రామంలోని శ్రీ కళ్యాణ రామాలయంలో మహాల య అమావాస్య పర్వ దినాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు వారి కుమా రులు కుమార్తె మధు కిరణ్ రెడ్డి, లావణ్యల ఆర్థిక సౌజన్యంతో 20 మంది అర్చకులు, పురోహితులు, దానాలు తీసుకునే స్వాములకు సంస్థ ప్రతినిధి, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు,అతిధుల చేతుల మీదుగా ఫలసరుకులు,కూరగాయలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దువ్వూరు మధుసూదన్ రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ధార్మిక లోకంలో ఎంతో సేవ చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన అర్చకత్వం,పురోహితాన్ని కులవృత్తిగా స్వీకరించిన బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని పెద్ద మనసుతో 70 వేల రూపాయల విలువచేసే స్వయంపాకం అంద జేసిన దాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఆలయ ప్రధాన అర్చక స్వామి, జ్యోతిష్య ప్రముఖ్ పురస్కార గ్రహీతలు వాకాని కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహాలయ అమావాస్య నాడు చేసే ఫలితం ఎన్నో రెట్లు అధిక ఫలితాన్నిస్తుందని,దాతలనే కాకుండా స్వీకరించిన వారికి కూడా పుణ్యఫలం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు,సైదాపురం, చిట్టమూరు మండలాల నుండి అర్చకులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.అనంతరం బ్రాహ్మణ కుటుంబాలకు, పాల్గొన్న భక్తులకు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో సంస్థ మహిళా ప్రతినిధి దీవివంశీప్రియ, సుప్రియ,సాకేత శ్రీనివాస్,లక్ష్మీ కుమారి, ముసునూరు సురేంద్ర రెడ్డి, సునీల్,శ్రీరామసేన సభ్యులు గురుప్రసాద్,శివకుమార్, నరేష్,రూపేష్, సుబ్రహ్మణ్యం, సాయిబాబు, విజయ్,శ్రీ వాణి,శేషమ్మ ,రాజా తదితరులు పాల్గొన్నారు.

నిధులు సిద్ధం... పనులు ఆలస్యం

- అవగాహన లోపంతో ఆగిన అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు



విశాలాంధ్ర - చంద్రగిరి: నిధులు సిద్ధంగా ఉన్నా దేవాదాయ శాఖ, అమ్మవారి పాలకమండలి అవగాహన లోపంతో చంద్రగిరిలోని శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయి. ఎండోమెంట్, తుడా, టీటీడీ ఫండ్స్ సుమారు 7.08కోట్ల రూపాయలు, మాచింగ్ గ్రాంట్‌గా మరో 1.21కోట్ల రూపాయలు వ్యయంతో అమ్మవారి ఆలయ పునః నిర్మాణ పనులను చేపట్టటానికి ఆలయ కమిటీ సంకల్పించింది. దేవాదాయశాఖ 1.20 రూపాయలతో అన్వేటి మండపం (రాతిపిల్లర్స్‌తో),ఆలయ ఇంటర్నల్ ప్రహరీ గోడ,దేవతా కళ్యాణ మండపం నిర్మాణం, తుడా నిధులు 1.03 కోట్ల రూపాయలతో వెచ్చించి అన్నదానం షెడ్,బాలాలయం షెడ్ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, టిటిడి నిధులు 2.35 కోట్ల రూపాయలుతో ముఖ మండపం, గర్భగుడి, అంతరాలయ నిర్మాణం, అలాగే తిరిగి టిటిడి నిధులు 2.50 కోట్ల రూపాయలు వెచ్చించి ఆలయ ప్రహరీ గోడ ఆలయ మొత్తం కవర్ అయ్యేలా రాతి కట్ట డంతో, ఫ్లోరింగ్, నాగదేవత మండపం, స్టోర్ రూము ఈ మొత్తానికి 20 శాతం మ్యాచింగ్ గ్రాంట్ అనగా తుడా నిధులు పోను మిగిలిన దేవాదాయ, టిటిడి నిధులు 6.05 కోట్లకు 1.21 కోట్ల రూపాయలు అవసరం కాగా ఇప్పటివరకు భక్తుల నుండి విరాళాల రూపంలో 1.13 కోట్ల రూపాయలు అమ్మవారి ఆలయానికి జమ అయ్యింది. ఈ పనులకు మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇంకా 8 లక్షలు రూపాయలు అవసరం కాగా గ్రాంటింగ్ మొత్తం తో కలిపి అమ్మవారి ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులుకు 8.29 కోట్ల రూపాయలు నిధులు మం జూరై సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. పనులు ప్రారం భమైన వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ కు కావాల్సిన 8 లక్షలు భక్తులు అమ్మవారి సమర్పించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికి తుడా నిధు లతో అన్నదానం షెడ్, బాలాలయం షెడ్ పూర్తి అయినట్లు ఆలయ అధికారి తెలిపారు. ప్రదాన పనులు చేపట్టకపోవడంతో దీనికి కారణం ఏమిటి? ఎవరు? ఎవరికి పాపము? ఎవరికి శాపమో అర్థం కాని పరిస్థితి. ఈ కారణంగానే గతంలో ఈవోగా పనిచేసిన పుట్టా రామకృష్ణారెడ్డిని బదిలీ చేసి అవగాహన కలిగిన తమ్మారెడ్డిని ఇఓగా నియమించినట్లు సమాచారం. ఏది ఏమైనా ఆలయ పునర్ని ర్మాణం పేరుతో ఆలయాన్ని తొలగించిన రోజు నుండి ఆలయంలో భక్తుల రాక తగ్గి ఆలయ ప్రాంగణం కళా విహీనం అయిందనటానికన్నా భక్తుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఎంత చొరవతో దేవాదాయ శాఖ, తుడా, టిటిడి నిధులు, భక్తుల నుండి విరాళాలు సేకరించిన పాలకమండలి అంతే చొరవతో నిర్మాణానికి అడుగులు వేయకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. దేవా దాయ శాఖ ఈవో తిమ్మారెడ్డి సమాధానం భక్తులను సంతృప్తి పరచడం లేదు.

సోమవారం నుండి పనులు ప్రారంబిస్తాం

- ఇఓ చిగు రాకుల రఘునాథరెడ్డి తిమ్మారెడ్డి

అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు ఆలస్యం కావడానికి ప్రస్తుత ఇఓ చిగురాకుల రఘునాథరెడ్డి తిమ్మారెడ్డి స్పందిస్తూ ఆలస్యానికి గల కారణాలు వివరించారు. అవ గాహన లోపంతో అభివృద్ధి పనులు ఆలస్యం కాదు,గతంలో ఆలయ పునర్నిర్మాణం పనులకు పూనుకొని వేసిన డిజైన్లు భక్తుల రద్దీకి సరి పోవని భావించి చుట్టుపక్కల ఆరడుగులు పొడగించి తిరిగి ఎస్టిమే షన్ వేపించి టిటిడికి పంపి నామని ఈ కారణంగానే ఆలస్యమైందని టిటిడి అప్రూవల్ చేసిందని సోమవారం నుండి పనులు ప్రారంభి స్తామని ఇందులో ఎలాంటి అవగాహనలోపం కారణం కాదని సమిష్టి కృషి, పాలకమండలి, టిటిడి సాంకేతిక విభాగంతో కూడు కున్న పని కారణంగానే భక్తు లకు అన్ని విధాలా సౌకర్యం కలిగించేందుకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో వీలయి నంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేస్తామని ఈ పనులన్నీ ఇ టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టినట్లు తిమ్మారెడ్డి తెలిపారు. ఏదేమై నప్పటికీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం కావడంతో భక్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. వీలై నంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రాజారెడ్డికి నివాళులు అర్పించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని కామిరెడ్డిగారి పల్లి వారం రోజుల కిందట అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. శనివారం ఆయన దశ దినకర్మ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అనంతరం ఆయన రాజారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి. పెద్దిరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయములో శనివారం జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ విష జ్వరం నుండి త్వరగా కోలుకోవాలని, అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదుటుపడాలని, బయటకు రావాలని, 2024లో ఎన్నికలలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు కలిసి సంయుక్తంగా సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శోభన్ బాబు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షురాలు జ్యోతి శ్రీ, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల ఉపాధ్యక్షురాలు సెల్వి తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలలో మహిళా టీచర్‌ను నియమించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్ ను నియమించాలని చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి నిబంధనలు అతిక్రమించి కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ సబ్జెక్ట్ కు సంబంధించి 30 సంవత్సరాల వయసు కలిగిన పురుష టీచర్ ను నియమించారని ఆరోపించారు. నిబంధనలు మేరకు కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్ ను లేకపోతే 50 సంవత్సరాల పైబడిన పురుష టీచర్ ను నియమించాల్సి ఉందన్నారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి నిబంధనలు అతిక్రమించి ఈ పాఠశాలలో స్టీఫెన్ అనే 30 సంవత్సరాల వయస్సు కలిగిన టీచర్ ను నియమించడం శోచనీయమని పేర్కొన్నారు. జరగరాని సంఘటన ఏదైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఈ విషయాన్ని స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని, కలెక్టర్ స్పందించి వెంటనే ఆ పాఠశాలకు మహిళా టీచర్ ను నియ మిం చాలని డిఈఓకు సూచించడం జరిగిందన్నారు. అయినా డీఈవో స్పందించకపోవడం శోచనీయమని తెలిపారు. వెంటనే కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ గా మహిళలను నియమించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

విజేత హైస్కూల్‌లో ఘనంగా దసరా వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజేత హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలలో భాగంగా బొమ్మల కొలువును ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు త్రిశూలంతో మహిషాసుర మర్ధిని వేష ధారణలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి విద్యార్థులకు శరన్నవరాత్రుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్‌ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామికి పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, చంద్రబాబుకు అక్రమ అరెస్టుల నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ టిడిపి నాయకులు శనివారం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొండమనాడులోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు తిరవళ్ల నెల చివరి శనివారం సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుల నుండి విముక్తి కలగాలని వారు జైల్లో అనారోగ్యం నుండి సంపూర్ణ ఆరోగ్యం కలగాలని రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయకుమార్, పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి రాగవుల్ యాదవ్, స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మాధవరెడ్డి, సోమశేఖర్, మునిరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యం కోసం టీడీపీ అభిమాని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పలమనేరు : చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని కోరు తూ టీడీపీ అభిమాని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. పలమ నేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి, మాజీ మంత్రి వర్యు లు ఎన్. అమర్నా థ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరు మండలానికి చెందిన ఎన్.శీనురెడ్డి (ఆర్‌టీ ఎస్‌నియోజకవర్గ అధ్యక్షులు) పాండిచ్చేరి ప్రాంతంలోని తిరుణాల్లూరులో గల శనీశ్వరస్వామి దేవస్థానం నందు శనివారం అమావాస్య సందర్భంగా చంద్రబాబు ఆరోగ్యం బాగుం డాలని ప్రత్యే క పూజలు నిర్వహించడం జరిగింది.సీ బీ ఎన్ ఫోటోకు దిష్టి తీసి గర్భ గుడి నందు దీపా రాధన చెయ్యడం జరిగింది.సీబీఎన్ మీద ఉన్న అక్రమ కేసులు తొలగిపోయి, కడిగిన ముత్యం వలే ఆయన బయటకి రావాలని పూజలు చెయ్యడం జరిగిందన్నారు.

వ్యాపారవేత్త రమణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం వగళ్లవారిపల్లెలో శనివారం వ్యాపారవేత్త రమణారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. వ్యాపారవేత్ర మణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. మంత్రి పెద్దిరెడ్డి వెంట ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్ , డిఎల్‌డిఏ చైర్మన్ సంతోష్ , ప్రజా ప్రతినిధులు, నాయకులు గోవిందరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,రాయల్ మో హన్, లోకనాథ్‌రెడ్డి, రామ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్, రవీంద్రారెడ్డి, కోదండ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో దంచికొట్టిన వాన

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు పరిసర ప్రాంతాలలో శని వారం సాయంకాలం ఉరుముల మెరు పులతో భారీ వర్షం కురిసింది. గత పది రోజులుగా తీవ్ర ఎండ వేడిమితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

కుప్పనపల్లి దళితవాడ గ్రామానికి

అంబులెన్స్, స్కూల్ బస్సులు వెళ్లేలా దారి కల్పించాలి

---- తాసిల్దార్‌కి సిపిఐ వినతి పత్రం ----

విశాలాంధ్ర - చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు మండలం, ఎస్ ఎస్ కొండ సమీపంలోని కుప్పనపల్లి దళితవాడ గ్రామానికి అంబులెన్స్ ,స్కూలు వ్యాన్ ,బోర్ బండి వెళ్లడానికి దారీ సౌకర్యం కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో గంగాధర్ నెల్లూరు మండల తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ ఎస్ ఎస్ కొండ సమీపంలోని కుప్పనపల్లి దళిత గ్రామానికి గత 50 సంవ త్సరాలుగా ఉన్నదారికి ఇరువైపులా రాతి కూసాలు నాటడంతో దారి కుదించడంతో గ్రామానికి అంబులెన్స్ , స్కూల్ వ్యాన్ , బోరు బండి రావడానికి తిప్పుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నదని, మండల తాసిల్దారు మరియు మెజిస్ట్రేట్ రెవిన్యూ అధికారులు పార్టీలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఆలోచించి కుధిస్తున్న రోడ్డున వెడల్పు చేసి కుప్పన్నపల్లి దళితవాడకు దారీ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి.మార్ కొండయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు దాసరి చంద్ర, జీ .డి .నెల్లూరు డిహెచ్పిఎస్ నాయకులు పి.రఘు చిత్తూరు నగర నాయ కులు పి .గజేంద్ర బాబు లు పాల్గొన్నారు

ప్రజా ప్రతినిధులు ఇచ్చే గౌరవం ఇదేనా...?

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన గంగవరం తెలుగుదేశం పార్టీ నాయకులు..కీలపట్ల పంచాయతీ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో తన పేరును విస్మరించి ప్రోటోకాల్ పాటించకుండా తనను అవమాన పరిచారు అంటూ టిడిపికి చెందిన స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు తీవ్రంగా ఖండించారు. అదేవి ధంగా మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ సైతం మాట్లాడు తూ... ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధికి అధికారులు, అధికార పార్టీ ప్రజాప్ర తినిధులు ఇచ్చే గౌరవం ఇదేనా... బీసీ సర్పంచ్ కావ డంతోనేఇలా చేశారా లేక టిడిపి సర్పంచ్ అని వివక్ష చూపారా అని ఆయన నిల దీశారు. అదేవి ధంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్ర మంలో భాగం గా పెద్దపంజాణి మండలం శివాడి గ్రామంలో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన జెండాలు, తోరణాలను స్థానిక ఎమ్మెల్యే పర్యటన ఉందనే కారణంతో అధికారులు తొలగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని గంగవరం ఎస్సీ సెల్ నాయకులు రవి పేర్కొ న్నారు. ఇలాంటి అప్రజా స్వామిక కార్యక్రమాలకు వత్తాసు పలికిన అధికా రులపై తాము చట్టపరమైన చర్యలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంగవరం మండల నాయకులు వెంకటర మణారెడ్డి, గోవిందరాజులు ,రాము ,వెంకటేష్, వరమ శివ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహానికి టిడిపి మహిళలు పూజలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాలతో గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం చెను గారిపల్లి లో వెలిసిన ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు చేశారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ ఆధ్వర్యంలో మహిళా నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి వి.మోహన్ మురళి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అంబేద్కర్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా బయటికి వస్తారని ఆశాభం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా నేతలు తులసమ్మ,సుగుణమ్మ, లలితమ్మ ,రాజారత్నమ్, ప్రేమలత,కృష్ణమ్మ,మోహన, రమణమ్మ, సరోజమ్మ, చంగల్‌రాయులు,హేమకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అటవీ అభివృద్ధి సంస్థకు

రూ.50 కోట్ల రూపాయలు ఆదాయం

- సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థకు ఈసారి 50 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చినట్లు స్థానిక అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య చెప్పారు.అటవీ అభివృద్ధి సంస్థ కార్యకలాపాలపై ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుతం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సాగవుతున్న యూకలిప్టస్ చెట్ల కటింగ్ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.37 ప్లాంటేషన్ని సంబంధించి 11000 హెక్టార్లలో సాగైన యూకలిప్టస్ చెట్లను కట్ చేస్తే 84 మెట్రిక్ టన్నుల వరకు వాటి కలప రావచ్చని అంచనా వేయడం జరిగింది అన్నారు.వీటిని టెండర్ దక్కించుకున్న గుత్తేదారులు ఆయా పరిశ్రమలకు తీసుకెళ్లడానికి పర్మిట్లు జారీ చేశామన్నారు.ప్రస్తుతం ఒకటన్ను యూకలిప్టస్ కలప తలసరిగా 6500 రూపాయలు ధర పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.2023- 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ లాభాల బాటలో ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.అలాగే అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మొక్కల పెంపకాల నర్సరీలను మూసివేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.అయితే మళ్లీ నర్సరీలను తెరిపించి వాటిని ఇతర అవసరాల కోసం వినియోగం తీసుకురా వడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.ఇందులో భాగంగానే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపామన్నారు. అలాగే 500 హెక్టాలలో మాత్రమే డివిజన్ పరిధిలో జీడి మామిడి సాగవుతున్నట్లు పేర్కొన్నారు.అయితే జీడి మామిడి చెట్ల వయసు అధికం కావడం వల్ల దిగుబడులు ఆశించిన మేరకు రాకపోగా, సస్య రక్షణ చేపట్టిన అందుకు తగ్గ ఆదాయం రావడం లేదన్నారు.అందుకని వయసు మీరిన జీటి మామిడి చెట్లను దశల వారీగా తొలగిస్తూ వాటి స్థానంలో యూకలిప్టస్ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఏదేమైనా అటవీ అభివృద్ధి సంస్థకు అధిక ఆదాయం వచ్చేలా దృష్టి సారిస్తామన్నారు.

చంద్రబాబు నాయుడుకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చిత్తూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేతలు డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి 36 రోజులు గడుస్తున్న సందర్భంగా ఆయన పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అలాగే రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థ, జైల్లోశాఖ, సిఐడి వారిని జగన్ రెడ్డి ప్రభు త్వం, తన చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాజకీయకక్షతో 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని వేధించడం దారుణం అన్నారు . జైల్లో ఉన్న వైద్యులు ఆయనకు స్కిన్ ఎలర్జీ అని డిహైడ్రేషన్ అని పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని తక్షణమే ఆయన వ్యక్తిగత వైద్యులచే చికిత్స అందించాలన్నారు. ఆయనకు జరగరానిది ఏదైనా జరిగితే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ నుంచి వెళి వేస్తారన్నారు .ఈ వి రేకుల సమావేశంలో నౌషద్ తోపాటు పలువురు మైనార్టీ నేతల పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -కార్వేటినగరం : ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండా లంటూ మండలంలోని ఈదువారిపల్లె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామికి తెలుగు తమ్ముళ్లు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని అదేవిధంగా జైల్ నుండి బయటకు రావాలని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ రావాలంటే నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వర రాజు, జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, మునికృష్ణ, చెల్లయ్య, యుగంధర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య రక్షణ, భద్రత కోసమే తేజో భారత్ సంస్థ

- తేజో భారత్ వ్యవస్థాపకురాలు కోలా విశాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలికల, మహిళల ఆరోగ్య రక్షణ, భద్రత కోసమే తేజో భారత్ సంస్థను స్థాపించినట్లు తేజో భారత్ వ్యవస్థాపకురాలు కోలా విశాలి తెలిపారు. శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అనేక గ్రామాలు నందు మహిళలు, బాలికల యొక్క స్వగృహంలో వారిని కోలా విశాలి సూచనలతో కలిశారు. భారత దేశంలోని ప్రము ఖ సంస్థ అయిన "మెన్ స్ట్రుపీడియా" వారి సౌజన్యంతో మహిళలకు వారి స్వగృహం నందు కలసి మహిళలకు ఋతుస్రావ యొక్క అవగా హనకు సంబంధించిన పుస్తకాలు, సానిటరీపాడ్స్ లను సుమారుగా 5000 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేజో భారత్ సంస్థ వ్యవస్థాపకురాలు కోలా విశాలి మాట్లాడుతూ కుంటుంబంలో మహిళలు ఆరోగ్యంగా, దృఢంగా, సేఫ్టీగా ఉంటే కుంటుంబం అభివృద్ధితో పాటు నవసమాజ నిర్మాణానికి మహిళ లోకము దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలికలకు బాడీసేఫ్టీ, మహిళలకు ఋతుస్రావం శుభ్రత నియమాల మీద అవగాహన కల్పించే ఏకైక సంస్థ తేజోభారత్ అన్నారు. సామాజిక మార్పుకోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఈ సందర్భంగా కోలా విశాలి ఉద్ఘాటించారు.

అత్తమామల నుండి కాపాడండి

జాతీయ రహదారిపై మైనార్టీ మహిళ నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణానికి చెందిన ఓక మైనార్టీ మహిళ ఎస్ షాన్వాద్ తన రెండేళ్ల బిడ్డతో కలిసి అనంతపురం చెన్నై జాతీయ రహదారిపై శనివారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టింది ఈ సందర్భంగా మైనార్టీ మహిళ మాట్లాడుతూ పెళ్లయిన నాటి నుండి నేటి వరకు అత్త మామ తన భర్త సోదరి సోదరీ భర్త నన్ను తీవ్రంగా వేధించడం జరుగుతున్నదన్నారు దీనిపై శుక్రవారం రోజున పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదు చేసినందుకు పోలీసుల సమక్షంలోనే నాపై బిడ్డపై దాడి చేసి ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు న్యాయం కావాలని వెళ్ళిన నాకు పోలీసులు న్యాయం చేయకుండా నాపై దాడి చేసిన నా భర్త కుటుంబ సభ్యులకు అండగా నిలబడడం జరిగిందని తెలియజేశారు అందువలన న్యాయం జరగదనే తీవ్ర మనస్థాపంతో రోడ్డుపై బైఠాయించడం జరిగిందన్నారు ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి నాకు న్యాయం చేస్తారని కోరుతున్నామన్నారు.

దివ్యాంగుల కార్యాలయానికి బీరువా వితరణ

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు పట్టణంలోని భజంత్రీ వీధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆశాజ్యోతి దివ్యాంగుల పేద ప్రజల సేవా సమితి కార్యాలయానికి నిరుద్యోగ జే ఏసి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ శనివారం కొత్త బీరువాను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి దివ్యాంగుల పేద ప్రజల సేవా సమితి అధ్యక్షురాలు సుబ్బమ్మ, కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ... మేము నూతనంగా ఏర్పాటు చేస్తున్న కార్యాలయానికి బీరువాను సహాయం చేసిన చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా మా దివ్యాంగుల కార్యాల యానికి ఎవరైనా దాతలు ముందుకువచ్చి సహాయం చేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు రామానాయుడు,ట్రెజరర్ హరికృష్ణ,శంకర్,పురుషోత్తం సురేఖ పాల్గొన్నారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు

భక్తుల భద్రతే ప్రధాన ధ్యేయం

అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు - 3054 మంది పోలీసులతో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు గట్టి భద్రత ఏర్పాటు

దసరా సెలవుల కారణంగా భక్తులు అశేష సంఖ్యలో పాల్గొనే అవకాశం - తదనుగుణంగా పోలీస్ శాఖ సిద్ధం

విశాలాంధ్ర- తిరుపతి : అక్టోబర్14న అంకురార్పణంతో ప్రారంభమై అక్టోబర్ 19 న గరుడ వాహనం, అక్టోబర్ 22న స్వర్ణరథం, అక్టోబర్ 23 న చక్రస్నానం, 15 వ తేది నుండి 23 వ తేది వరకు శ్రీవారి వాహన సేవలు తిరుమలనాలుగు మాడ వీధుల్లో నిర్వహిస్తున్నారు. మాడవీధుల్లో విధులు నిర్వర్తించే వారు తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి.పోలీసులు భక్తుల మనోభావాలను గౌరవించాలి, మర్యాద పూర్వకంగా మెలగాలి.. ఎట్టి పరిస్థితుల్లో కూడా భక్తులతో దురుసుగా ప్రవర్తించరాదు.అత్యవసర సమయాలలో హడావిడి లేకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి.భక్తులకు ఏవైనా అనుమానాస్పద వస్తువులు గాని వ్యక్తులు గాని కనిపిస్తే వెంటనే దగ్గరలోని పోలీసువారికి తెలపాలి.చిన్నపిల్లలు, వృద్ధులకు తప్పనిసరిగా జియో-ట్యాగ్ కట్టే విధంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశాం.తిరుమలకు వచ్చే భక్తులు వృద్ధులు, చిన్నపిల్లలు విధిగా జియో-ట్యాగ్ ను కట్టుకోవాలి.భక్తులకు సంతృప్తికరంగా వాహనసేవ దర్శనం కల్పిస్తాం. ఆలయ నాలుగు మాడ వీధుల గ్యాలరీలలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో తోపులాట జరుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశాం. తిరుమలలో 32 పార్కింగ్ స్థలాలను గుర్తించి సుమారు 15,000 వాహనాలు ను పార్కింగ్ చేయుటకువీలుగా ఏర్పాటు.టూరిస్ట్ బస్సులు మరియు తిరు మలకు అనుమతి నిరాకరించిన(సీటింగ్ కెపాసిటీ ఎక్కువ ఉన్న టెంపో (ట్రావెల్) వాహనాలకు జూ పార్క్ రోడ్ నందు గల దేవలోక్ పార్కింగ్ ప్రాం తాన్ని ఉపయోగించుకోవాలి.తిరుమలలోని అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో పోలీస్ శాఖ పనిచేస్తుంది.తిరుమల పోలీస్ కంట్రోల్ రూమ్ నందు బందోబస్తు పోలీస్ అధికారులతో సమావేశమై బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ పి.వరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,ఈ సమావేశాన్ని గురించి జిల్లా ఎస్పీ పి.వరమేశ్వర రెడ్డి ఐపీఎస్., మాట్లాడుతూ గత నెలలో జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాలలో పోలీస్ పాత్ర చాలా కీలకం..అనునిత్యం సమయస్ఫూర్తితో వ్యవహరించి విజయవంతం చేశారు. అదే స్ఫూర్తితో రేపటి నుండి ప్రారంభమయ్యే నవరాత్రి బ్రహ్మోత్సవాలలో కూడా మరింత క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. దసరా సెలవుల కారణంగా ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అశేషంగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున రేపటి నుంచి పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ కట్టుదిట్టంగా బందోబస్తు విధులను నిర్వర్తించాల న్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు రెండు ఘాట్ రోడ్లు, తిరు మల పరిసర ప్రాంతాలన్నింటిని స్పెషల్ పార్టీ పోలీసులతో జల్లెడ పడతాం న్నారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లు ఘాట్ రోడ్లు, తిరుమల పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు చేస్తాయన్నారు. ఈ తనిఖీలు నిరంతరం బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు జరుగుతాయన్నారు. ఆక్టోపస్ సిబ్బంది కూడా తిరుమలలో ప్రత్యేక నిఘా తో పనిచేస్తుందన్నారు .తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు గ్యాలరీలలో చేరుకున్న భక్తులు తొక్కిసలాట జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టామన్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద తగిన సిబ్బందిని నియమించి పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. గరుడ సేవ రోజున టిటిడి నిర్దేశించిన సమయానికి భక్తులను గ్యాలరీలలోకి అనుమతిస్తామన్నారు. తిరుమల మొత్తం సీసీ కెమెరాలతో మరియు పోలీసుల ఆధీనంలో ఉంటుందన్నారు. తమ సిబ్బంది కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ కెమెరాలను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తారన్నారు. ఎక్కడైనా రద్దీ పెరిగినా కూడా ఆ ప్రాంతాలను అప్పటికప్పుడే గుర్తించి తగు చర్యలు చేపడతామన్నారు.భక్తులు చిన్నపిల్లలను, వృద్ధులను జాగ్రత్తగా తమ వెంట ఉండేలాగా చూసుకోవాలని, అదే సమయంలో చిన్న పిల్లలకు వృద్ధులకు జియో-ట్యాగింగ్ తప్పనిసరిగా కట్టుకోవాలన్నారు. తద్వారా ఒకవేళ వారు తప్పిపోతే వారిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. దయచేసి భక్తులు జియో టాకింగ్ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని భక్తులకు మనవి చేశారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నేరాలను నియంత్రించేందుకు 110 మందిక్రైమ్ పార్టీ అధికారులు సిబ్బందిని నియమించామన్నారు. ఇప్పటికే తిరుమలలోనిపలు ప్రదేశాలలో చైన్ స్నాచింగ్, జీప్ ఓపెనింగ్, బ్యాగ్ లిఫ్టింగ్ లాంటి నేర ప్రదేశాలను గుర్తించారు. ఈ ప్రాంతాలలో వేలిముద్రలు, వ్యక్తి యొక్క మొహాన్ని గుర్తించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామన్నారు. పాత నేరస్తులను గుర్తించ గలిగే సిబ్బందిని జిల్లాలు,ఇతర రాష్ట్రాల నుండి ఈ బందోబస్తుకు ఉపయోగిస్తున్నాము. గరుడ సేవ రోజున ఇంకా అధనంగా 170 మంది క్రైమ్ సిబ్బంది రంగంలోకి దిగి ఎలాంటి క్రైమ్ జరగకుండా నియంత్రణ చర్యలు చేపడతామన్నారు.తిరుమల నందు ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలి. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల రోడ్ల పై ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా భక్తులు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల నందు తమ వాహనాలను పార్కింగ్ చేసుకుని పోలీసు వారికి తమ తోటి భక్తులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పి.వరమే శ్వర రెడ్డి ఐపీఎస్., విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు నేర విభాగం శ్రీమతి విమల కుమారి తిరుమల ముని రామయ్య సాయుధ దళంలక్ష్మీనారాయణరెడ్డిఎస్బిడిఎస్పిగిరిధర,బందోబస్తువిధులు నిర్వర్తించబోయే డీఎస్పీలు, సీఐలు జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్,ఎస్సైలు పాల్గొన్నారు.